నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
ఆదివారం | 14 జనవరి 2024 | పేజీలు 8



రైలు

కర్నూలు నుంచి
# అయోధ్యకు నేరుగా వెళ్లొచ్చు
- ప్రతి శుక్రవారం ఒక రైలు
- ప్రతి బుధవారం లక్నో వరకు

**కర్నూలు, సూర్య ప్రతినిధి:** రామజన్మ భూమి అయోధ్యలో నూతన ఆలయం మరో 10రోజుల్లో భక్తుల దర్శనార్థం ప్రారంభం కానుంది. ఈ నెల 22న ఆలయ ప్రాణప్రతిష్ట నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో భక్తులందరిలోనూ అయోధ్యకు వెళ్లాలన్న కోరిక ప్రారంభమైంది. ఇందుకోసం మార్గాలను అన్వేషిస్తున్నారు. కర్నూలు వాసులు ఎలాంటి ఇబ్బంది లేకుండా కర్నూలులో రైలు ఎక్కితే నేరుగా అయోధ్యకు భక్తులు వెళ్లొచ్చు. కర్నూలు నుంచి అయోధ్యకు సమీపంలోని లక్నో వరకు వెళ్లి అక్కడి నుంచి రైలు, రోడ్డు మార్గంలో మరో రెండు గంటలు ప్రయాణించి అయోధ్యకు చేరుకునేందుకు మరో రైలు ఉంది. ఈ రెండు రైళ్లలో భక్తులు తమకు అనుకూలమైన రైలును మిగతా 2లో



నేడు భగవాన్
# శ్రీ బాలసాయి జన్మదిన వేడుకలు
- ఉచిత వైద్య శిబిరం, సేవ, పూజా కార్యక్రమాలు
- బాలసాయి మేనేజింగ్ ట్రస్టీ రామారావు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** భగవాన్ శ్రీబాలసాయి జన్మదిన వేడుకలు ప్రపంచ శాంతి సదస్సు కార్యక్రమం ఆదవారం ప్రత్యేక పూజలతో ప్రారంభమవుతుందని బాలసాయి మేనేజింగ్ ట్రస్టీ రామారావు తెలిపారు. ప్రతి ఏడాది బాలసాయి జన్మదినాన్ని పురస్కరించుకొని బాలసాయి ఆశ్రమం శ్రీ నిలయంలో ఉదయం 7గంటల నుంచి సేవ కార్యక్రమాలు, పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా ఓమ్ని, ఆర్కా, అమ్మ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బీపీ, షుగర, ఈసీజీ, బోన్‌టెస్ట్‌ల ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తుమన్నారు. అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే సాయంత్రం శృంగేరి శారద పీఠం ఆస్థాన పౌరాణికులు బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రితో ఆధ్యాత్మిక ప్రవచనం ఉంటుందన్నారు. పేదవారికి ఉచిత కుట్టుమిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, మిగతా 2లో

సంక్రాంతి తరువాత
# రాజకీయ సందడి


సుప్రీం కోర్టు భవనం

- 16న స్కిల్ కేసులో సుప్రీంతీర్పు
- 17న వైసీపీ నాలుగో జాబితా

2లో


భగవాన్ శ్రీ బాలసాయి బాబా వారి జన్మదిన వేడుకలు
మరియు ప్రపంచ శాంతి సదస్సు



14-01-2024 ఉ॥ 7.గం॥ ల నుండి బాబా వారికి అభిషేకం
శ్రీ చక్రార్చన, భజనలు, భగవాన్ శ్రీ బాలసాయి బాబా ఆశ్రమము, శ్రీనిలయం, కర్నూలు నందు జరుగును.

దీనజన సేవా కార్యక్రమాలు
మెగా మెడికల్ క్యాంప్
ఓమ్ని హాస్పిటల్, ఆర్క హాస్పిటల్, అమ్మ హాస్పిటల్ ఆధ్వర్యంలో B.P,SUGAR, ECG, Consultation, Bone Density టెస్టులు చేసి మందులు ఉచితంగా ఇవ్వబడును.

అందరూ ఆహ్వానితులే

మధ్యాహ్నం 1.గం॥లకు ప్రసాద వితరణ (అన్న ప్రసాదం)

సాయంత్రం 6.00 గం॥లకు శృంగేరి శారదా పీఠం ఆస్థాన పౌరాణికులు
భారతీ తీర్థ పురస్కార గ్రహీత డా॥బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి గారిచే ఆధ్యాత్మిక ప్రవచనం జరుగును.

భక్తులందరూ విచ్చేసి భగవాన్ శ్రీ బాలసాయి బాబా వారి జన్మదిన వేడుకలలో పాల్గొని బాబా వారి దివ్య ఆశీస్సులు పొందగలరు.

భగవాన్ శ్రీ బాలసాయి బాబా సెంట్రల్ ట్రస్ట్

సూర్య

ఆదివారం | 14 జనవరి 2024

కర్నూలు నుంచి

# అయోధ్యకు నేరుగా వెళ్లొచ్చు

(మొదటిపేజీ తరువాయి)

ఎంచుకొని అయోధ్య రామాలయం దర్శనానికి వెళ్లేందుకు వీలువుతుంది. నేరుగా అయోధ్యకు వెళ్లే రైలు కర్నూలులో రైలు నంబరు 15024 ప్రతి శుక్రవారం ఉదయం 6.40గంటలకు బయలుదేరి శనివారం సాయంత్రం 4.25గంటలకు అయోధ్యకు చేరు కుంటుంది. సీతా రాముల వారిని దర్శించుకోవడానికి శనివారం ఎంతో మంచిదని భక్తులు విశ్వసిస్తుంటారు. ఈ రైలులోఅయోధ్యకు నేరుగా వెళ్లి స్నానాలు ముగించుకొని రాత్రి సమయానికి దర్శనం పూర్తి చేసుకోవచ్చు. ఈ రైలు బెంగుళూరు నుంచి కర్నూలు, హైదరాబాదు, లక్నో మీదుగా వెళ్తుంది. ఇదే రైలు తిరుగు ప్రయాణంలో రైలు నంబరు 15023తో ప్రతి మంగళ వారం ఉదయం 11.40గంటకు అయోధ్యలో బయలు దేరి మరుసటి రోజు అర్ధరాత్రి 12.08గంటలకు కర్నూలు చేరకుంటుంది. మరో రైలు లక్నో వరకు మాత్రమే ఉంది. రైలు నంబరు 22683తో వెళ్లే రైలు కర్నూలులోప్రతి బుధవారం ఉదయం 6.40గంటలకు బయలుదేరి ఆ మరునాడు గురువారం సాయంత్రం 6.10గంటలకు లక్నో చేరుకుంటుంది. అక్కడి నుంచి మరో రెండు గంటలు రైలు, రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించి రాత్రి సమయానికి అయోధ్యకు చేరుకోవచ్చు. ఇదే రైలు నంబరు 22684తో లక్నోలో ప్రతి గురువారం సాయంత్రం 3.55గంటలకు బయలు దేరి శనివారం ఉదయం 5.30గంటలకు కర్నూలు చేరుకుంటుంది. అయోధ్యకు వెళ్లాలనుకునే భక్తులు అయోధ్య రామాలయం దర్శనం అనంతరం కాశీకి వెళ్లి దర్శనం చేసుకునే అవకాశం ఉంది. అయోధ్య నుంచి వారణాశి (కాశీ) వరకు పలు రైళ్లు అందుబాటులో ఉన్నాయి. సుమారు అయిదు గంటల ప్రయాణం అనం తరం అయోధ్య నుంచి కాశీకి వెళ్లవచ్చు. అయోధ్యలో



అయోధ్య రామ మందిరం

రామాలయం భక్తుల సందర్శనార్థం ప్రారంభమైన అనం తరం వెళ్లాలని భారీ సంఖ్యలో భక్తులు ఉత్సాహం ఉన్న నేపథ్యంలో దక్షినాది రాష్ట్రాల నుంచి వారణాశి, అయోధ్యలకు మరి కొన్ని రైళ్లు ప్రారంభించాలని కోరుకుంటున్నారు.

## నేడు భగవాన్ శ్రీబాలసాయి జన్మదిన వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

గ్రైండర్‌లు, తోపుదు బండ్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ జన్మదిన కార్యక్రమాలకు జిల్లాలోని ప్రజాప్రతినిధులు హాజరవుతారని జిల్లాలోని బాలసాయి భక్తులు, ప్రజలు పాల్గొని ఆయన కోరారు.

## శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర వేళాయె

### మహా రథంకు ప్రత్యేక పూజలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 27వ నీలకంఠేశ్వర స్వామి జాతరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం ఆర్షయ్య కాలము నుండి పుష్య మాసము జరుగు పార్వతి పరమేశ్వర



కళ్యాణం మహారథోత్సవం కొరకు సాంప్రదాయ ప్రకారంగా ఎద్దులుంటి మాచాని వంశస్థులు, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మాచాని నాగరాజు నీల మురళీధర్ ఆధ్వర్యంలో మహారతాన్ని బయటికి తీశారు. ఈ మేరకు మహా రథన్ని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాచాని శివశంకర్, జగదీష్, శ్రీకాంత, శ్రీ హనుమేష్, హరి శేఖర్, శివ కేశవ, శ్రీ వెంకటేశప్ప రాజు ,మహేష్ ,అను ప్రసాద్,జగన్నాథ్,నాగరాజు చంద్రశేఖర్, శ్రీ సోమేష్, గడిగే మోహన్, ఉపేంద్ర, సరళ సురేష్, ముత్తయిదు పూజారిలు తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోరికలు తీర్చే మీరసావలి నాసిర్ షరీఫ్



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో వెలసిన మీరసావలి నాసిర్ షరీఫ్ భక్తుల కోరికలు తీర్చే స్వామివారిగా భక్తుల చేత పూజలు అందుకుంటున్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ రోజు నుంచి మూడు రోజులపాటు స్వామి వారి ఉరుసు మహోత్స వాలు అంగరంగవైభవంగా జరుగుతాయి. 14న గంధం, 15న ఉరుసు, 16న కిస్తీ నిర్వహించడం జరుగుతుంది. సుదూర ప్రాంతాల నుంచి భక్తులకు పెద్ద ఎత్తున తరలివస్తారు. మీరసావలి నాసిర్ షరీఫ్ ఉరుసు మహోత్సవాలకు అన్ని ఏ ర్పాట్లు పూర్తి చేశామని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని దర్గా కమిటీ నిర్వహకులు తెలిపారు.

## సంక్రాంతి తరువాత రాజకీయ సందడి

**కర్నూలు, సూర్య ప్రతినిధి: :** రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి పండుగ తరువాత రాజకీయ సందడి తీవ్రతరం కానుంది. పండుగ ముగిసిన మరునాడే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ప్రభుత్వం పెట్టిన స్కిల్ డవలప్‌మెంటు కుంభకోణం కేసుపై సుప్రీం కోర్టు తీర్పు చెప్పనుంచి చాలా రోజుల నుంచి ఈ తీర్పు కోసం సర్వత్రా ఎదురుచూస్తున్నారు. స్కిల్ డవలప్‌మెంటు కేసులో 17ఎ చట్టాన్ని అనుసరించకుండా అరెస్ట్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ చంద్రబాబు కోర్టును ఆశ్రయించారు. ఇదే కేసులో ఆయన సుమారు 52రోజుల పాటు రిమాండ్ ఖైదీగా రాజమండ్రి కేంద్ర కారాగారంలో గడిపారు. చంద్రబాబుపై స్కిల్ డవలప్‌మెంటు కేసులో నిందితునిగా నమోదు చేయడం ఆ వెంటనే అరెస్ట్ చేయడం దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఈ కేసులపై ఆయన హైకోర్టు, సుప్రీంకోర్టులో న్యాయం కోసం పోరాడుతున్నారు. అయితే 17ఎ చట్టాన్ని పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ఈ చట్టం చంద్రబాబు కేసుకు వర్తిస్తుందా లేదా అన్నది సుప్రీం కోర్టు తేల్చనుంది. ఈ తీర్పు చంద్రబాబుకు అనుకూలంగా వస్తే కేసు కొట్టివేస్తారు. దాంతో దీని ప్రభావం చంద్రబాబు నాయుడుపై నమోదై ఇటీవలే ముందస్తు బెయిలు మంజూరు అయిన మూడు కేసులపై కూడా ఉంటుందని న్యాయవాద వర్గాలు భావిస్తున్నాయి. చంద్రబాబు నమోదైన కేసులన్నీ రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నవేనని ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో వాదించారు. ఇటీవల ఇన్నర్ రింగురోడ్డు, మద్యం కేసు, ఉచిత ఇసుక కేసుల్లో వాదనల అనంతరం ప్రాథమిక సాక్ష్యాధారాలు చూపకపోవడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. దీని కారణంగా చంద్రబాబు ముందస్తు బెయిలుకు అర్హుడేనంటూ న్యాయమూర్తులు వ్యాఖ్యానించారని న్యాయవాదులు వెల్లడిస్తున్నారు. ఇక 17ఎ చట్టాన్ని అనుసరించలేదని సుప్రీం కోర్టులో జరిగిన వాదోపవాదాల అనంతరం తీర్పు తమకు అనుకూలంగా వస్తుందని టిడిపి వర్గాలు ధీమాతో ఉన్నాయి. ఇదే జరిగితే రానున్న ఎన్నికల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో ఎన్నికల బరికి సిద్ధమవుతారు. టిడిపి సైతం తమ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను కూడా సంక్రాంతి తరువాత విడుదల చేయాలని నిర్ణయించిన విషయం విదితమే. సుప్రీం తీర్పు తరువాత జరిగే పరిణామాల నేపథ్యంలో జాబితా 19, 20వ తేదీల్లో విడుదల చేయవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక వైసిపి నాలుగో జాబితా కూడా అదే సమయంలో విడుదల అయ్యే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. చంద్రబాబుపై నమోదు చేసిన కేసులో ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో ఎదురు దెబ్బ తగిలితే దాని ప్రభావం పార్టీపై తీవ్రంగా ఉంటుందని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. అయితే కేసు కొట్టివేయరని బెయిలు ఇచ్చే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. కేసును కొట్టివేస్తే తమకు ఇబ్బందులు తప్పవని వారు ఆందోళన చెందుతున్నారు. కేసును కొట్టి వేయకుండా బెయిలు ఇచ్చినా తమకు నష్టం ఏమీ లేదని వారు స్పష్టం చేస్తున్నారు. మొత్తం మీద సంక్రాంతి తరువాత రాజకీయ సందడి నెలకొని ఉంటుందనడంలో ఎలాంటి అనుమానం లేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేగాకుండా ఎన్నికల్లో టికెట్ ఖరారు అయిన వారు, టికెట్ ఖచ్చింతంగా వస్తుందన్న ధీమా ఉన్న వారు ఎన్నికల ప్రచారం కూడా ప్రారంభిస్తారని వారు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యే లోపే రెండు ప్రధాన పార్టీలతో పాటు జనసేన కూడా తమ అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారని వారు భావిస్తున్నారు. ఇక బిజెపి మాత్రం సమయం తీసుకొని ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యాకే అభ్యర్థులను ఖరారు చేస్తారని అంచనా వేస్తున్నారు.

15న నిర్వహించబోయే

## స్పందన రద్దు

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** ఈ నెల 15వ తేదీ సోమవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించబోయే స్పందన కార్యక్రమం సంక్రాంతి



జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

పండుగ సందర్భంగా తాత్కాలికంగా రద్దు చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. కావున అర్జీదారులు వ్యయ ప్రయాసలతో స్పందన కార్యక్రమానికి రావద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. వచ్చే సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు.

తరాలు మారినా తీరు మారని

# చిన్నతుంభళం గ్రామం..



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్న తుంభళం గ్రామం మేజర్ గ్రామపంచాయతీ అయనప్పటికీ సమస్యలతో కోట్టుమిట్టాడుతోంది. అయితే గ్రామంలో సుమారుగా 5వేలకుపైగా జనాభాఉంది. ముఖ్యంగా గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో మురుగు నీరంతా రోడ్లపైకి చేరి రోడ్డంత బురద మయంగా మారిందనిరోడ్డుపై వెళ్ళలన్న అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. గ్రామం పేరుకే మేజర్ పంచాయతీ అయినప్పటికి సమస్యలు మాత్రం యథావిధిగా ఉన్నాయని స్థానికులు తెలిపారు. గ్రామంలో తరాలు మారినా తీరు మాత్రం తీరడంలేదనిఅంటున్నారు.



అలాగే గ్రామానికి ప్రధాన మైన రోడ్డుకు ఇరువైపులా మురుగు కాలువలు లేక మరుగు నీరు జలప్రవాహంలాగ మారిందని అయిన గ్రా సర్పంచ్ గాని ఇటు పంచాయతీ కార్యదర్శి గాని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అలాగే రోడ్డుకు ఇరువైపుల అక్రమ కట్టడాలు వల్ల రోడ్డు మరింత ఇరుకుగా మారిందని. ఉదయం సాయంత్రం వేళలో జనాలు. ఆటోలు. ఎద్దులుబళ్ళు ద్విచక్ర వాహనాలు రావాలన్నా పోవాలన్నా మరింత ఇక్కట్లుకు గురి కావాల్సిన పరిస్థితి దాపురించిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గ్రామంలోఏలాంటి అభివృద్ధి నోచుకోక ఏక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.ప్రతిసారి

- **పేరుకే మాత్రం పెద్ద మేజర్ గ్రామ పంచాయతీ.. అభివృద్ధి మాత్రం శూన్యం..**
- **డ్రైనేజీ అస్తవ్యస్తం...**
- **నడిరోడ్డుపైనే మురుగు నీరు ప్రవాహం..**
- **పట్టించుకోని గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి**
- **ఇక్కట్లులో గ్రామప్రజలు**



ఎన్నికల్లో మాత్రం వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఏన్నికల్లో అనేక హామీలు ఇచ్చితమచేత ఓట్లు వేయించుకొని తీరా గెలిచిన తరువాత ప్రజాప్రతినిధులుతమ గ్రామ సమస్యలను గాలికి వదిలేసి వెళ్లిపోతున్నారే తప్పా ఇక్కడ సమస్యలు మాత్రం పరిష్కారం చూపడం లేదన్నారు. పారిశుధ్యం పూర్తిగా లోపించి ప్రజలు అనేక వ్యాదుల బారినపడిన అధికారులు. నాయకులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణ లు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

### భవిష్య నిధి రుణాలు సరే....

# మిగిలిన బకాయిలు ఎప్పుడు : యుటిఎఫ్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల రూ.18వేల కోట్ల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపి యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన 3 దశల పోరాటాల ఫలితంగా 12వ తేది కేవలం భవిష్య నిధి రుణాలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని మిగిలిన ఏపిజిఎల్ఐ, పిఆర్‌సి, డిఏ, సంపాదిత సెలవుల ఎన్ క్యాష్‌మెంట్ తదితర ఆర్థిక బరాయిల మాటేమిటీ అని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు శాంతిప్రియ, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, యుటిఎఫ్ జిల్లా నాయకులు అబ్దుల్‌లతీఫ్‌లు ప్రశ్నించారు. శనివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాలు చేసిన ప్రతిసారి ఏదోఒకమాట చెప్పి ప్రభుత్వం తప్పించుకుంటోందని, ఉపాధ్యాయులను మభ్యపెడుతూ పబ్బంగడుపుతోందని విమర్శించారు. వేలకోట్ల ఆర్థిక బకాయిలు చెల్లించాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో శాంతియుతంగా ఆందోళన చేపడుతున్న కార్యకర్తలను అప్రజాస్వామికంగా అరెస్ట్ చేసి ఉపాధ్యాయులు అని చూడకుండా ఈడ్చుకొని వెళ్ళడం అమానుషమని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్‌సి


నిరసన వ్యక్తం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

విషయంలో కాలయాపన చేస్తోందని కావున 30 శాతం వరకు మధ్యంతర భృతి చెల్లించాలని, పిఆర్‌సి నిధి విధానాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మిగిలిన ఆర్థిక బకాయిలు చెల్లించేంతవరకు పోరాటం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్లు చంద్రమోహన్, హరినారాయణ, మండల సహాధ్యక్షులు రమేష్‌నాయుడు, ఆర్థిక కార్యదర్శి మధు, మండల సీనియర్ నాయకులు సాలయ్య, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**– జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆసుపత్రిలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కర్నూలు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి అన్నారు. శనివారం నగరంలోని జీజీహెచ్ ధన్వంతరి హాల్‌లో వివిధ విభాగాల్లో పనిచేస్తున ఎంఎన్‌ఓలు, ఎఫ్ఎన్‌ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేస్తున్న కొందరి పనితీరు సరిగా లేదని అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి ఎక్కడైనా డబ్బు వసూలు చేసినట్లు తెలిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో ఎక్కడ డ్యూటీ వేసిన వారు అక్కడే పనిచేయాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జీజీహెచ్ సూపరింటెండెంట్

ఆసుపత్రిలో ఎంఎన్‌ఓ, ఎఫ్ఎన్‌ఓల సంఖ్యను పెంచడానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు వెంకటేశ్వరరావు, హేమనళిని, వెంకటరమణ, శివబాలనగాంజన్, కిరణ్‌కుమార్, సునిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.


నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

# జర్నలిస్టులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. శనివారం నగరంలోని కలెక్టర్ కార్యాలయంలోని సమాచార శాఖ కార్యాలయంలో ఫోటో వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మీసాల రామస్వామి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జర్నలిస్టులకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్‌శర్మ మాట్లాడుతూ జర్నలిస్టులు సరైన సమయానికి ఆహారం తీసుకోవాలన్నారు. లేకపోతే ఆరోగ్యం చెడిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మనోహర్, మల్లికార్జున, శ్రీనివాసులు, రామస్వామి, ఆంజనేయులు, రామక్రిష్ణ, చెన్నయ్య, రమేష్ పాల్గొన్నారు.

## 15న జిల్లాస్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో మీరసావలి నాసిర్ షరీఫ్ ఉరుసును పురస్కరించుకొని జిల్లా స్థాయి పురుషులు ఓపెన్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు రూ.500లు ప్రవేశ రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ.20వేలు, రెండవ బహుమతిగా రూ.15వేలు, మూడవ బహుమతిగా రూ.10వేలు, నాల్గవ బహుమతిగా రూ.5వేలు, 5వ బహుమతిగా రూ.3వేలు అందజేయడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9949073763, 7989464141 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# మా అభివృద్ధికి ఉపాధ్యాయులే కారణం

## 2011-2012 పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** నేడు ఉన్నత స్థానాలలో ఉన్నామంటే ఆ అభివృద్ధికి ముఖ్య కారకులు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులే కారణమని 2011-2012 విద్యా సంవత్సరం పదవ తరగతి పూర్వపు విద్యార్థులు అన్నారు. శనివారం మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 2011-2012 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థులు హెచ్ఎం అంజనప్ప అధ్యక్షతన పూర్వపు విద్యార్థులు సుధాకర్, హరి, రామాంజినేయులు, అరవింద్, చరణ్‌ల సహకారంతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ


పూర్వపు ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వపు విద్యార్థులు

కార్యక్రమంలో పూర్వపు హెచ్ఎం సత్యనారాయణ, రాంప్రసాద్, సుబ్బరాయుడు, శివయ్య, లక్ష్మన్న, వెంకటేశ్వర్లు, నాగజ్యోతి, వేణుగోపాల్, అంజనప్ప, సర్వజ్ఞమూర్తి, గోపాల్, దివాకర్, పూర్వపు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రైమ్ స్పాట్

# లారీ ఆర్టీసీ బస్సు ఢీకొని ఆర్టీసీ బస్సు డ్రైవర్ మృతి

## – 13 మందికి గాయాలు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్సు లారీ ఢీకొన్న సంఘటనలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ మృతిచెందగా, 13మంది ప్రయాణీకులు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం బస్సు డిపోకు చెందిన ఏపీ02జెడ్ 0355 బస్సు శ్రీశైలంకు ఇద్దరు డ్రైవర్లతో బయలుదేరింది. మార్గమధ్యలోని ఉలిందకొండ పోలీసుస్టేషన్ వద్దకు రాగానే జాతీయ రహదారిపై ఎటువంటి సేఫ్టీ కోన్స్ పెట్టకుండా రోడ్డుకు రిపేరీ చేసుకుంటున్న లారీ ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ మద్దల ఆంజనేయులు మృతిచెందాడు. మరో 13మంది ప్రయాణీకులు గాయపడ్డారు. దీనిపై ఉలిందకొండ పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


ప్రమాద సంఘటన వివరాలు సేకరిస్తున్న పోలీసులు

# హత్య కేసులో 13 మంది ముద్దాయిలు అరెస్టు..!

## ఇందులో ఇద్దరు మైనర్లు

**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :** డిసెంబర్ 31వ తేదీ రాత్రి ఎమ్మిగనూరు పట్టణంలో మహబూబ్ ( 23) అనే యువకుడి హత్య కేసులో 11 మంది ముద్దాయిలను అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ మధుసూదన్ రావు శనివారం రాత్రి పత్రిక ప్రకటనలో తెలిపారు. సీఐ మాట్లాడుతూ.. జిల్లా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు టౌన్ డీఎస్పీ సీతారామయ్య ఆధ్వరంలో పట్టణ పోలీసుల బృందం కలిసి ముద్దాయిలు బోయ రాజు అలియాస్ ధర్మపురం రాజు, బోయ వెంకటేష్, వేంకటపురం వెంకటేష్ అలియాస్ వెంకీ, బోయ చరణ్ రాజు అలియాస్ ధర్మపురం చరణ్, సుగూరు హెూమ్ దీప్, ఈడిగ గోపాల్ గౌడ్, కొమ్ము రాజశేఖర్, గొల్ల బాలాజీ, వడ్డే పవన్ కళ్యాణ్, బోయ కారుమంచి ఉరుకుందు, ఉప్పర యశ్వంత్ కుమార్, ఉప్పర ముగతి భీమాలతో పాటు మరో ఇద్దరు మైనర్లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. కట్టెలతో, చేతులతో, కాళ్లతో కొట్టి చంపారాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరారీలో ఉన్న వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సుభాన్, మద్దిలేటి, శివ ప్రసాద్, కానిస్టేబుల్ ఉసేని, రవి, రవి ప్రకాష్ రెడ్డి, ఫరూక్, లోకేశ్, లక్ష్మన్న, సత్యా రాజులు టీం ఏర్పడి ముద్దాయిలను పట్టుకున్నారని పేర్కొన్నారు.

# కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం


నివాళులర్పిస్తున్న వైకాపా నాయకులు మురళీరెడ్డి

**కోసిగి, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్నా.. కష్టాల్లో ఉన్నా.. వైకాపా కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటామని వైకాపా నాయకులు మురళీరెడ్డి అన్నారు. కోసిగి గ్రామంలోని ఎంపిటిసి గానిగి ఈరస్వామి తండ్రి గానిగి తిప్పయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. అలాగే జుమ్మలదిన్నె గ్రామంలో ఈడిగ జయరాం అనే వైకాపా కార్యకర్త కూడా అనారోగ్యంతో మృతిచెందినట్లు సమాచారం రావడంతో ఎమ్మెల్యే బాలనాగరెడ్డి ఆదేశాల మేరకు మురళీరెడ్డి మృతిచెందినవారికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు జగదీష్‌స్వామి, కొరివి నాగరాజు, బుడుగుజంగలం అయ్యప్ప, అంజి, కుమార్, తిమ్మారెడ్డి, గ్యాంగ్ ఈరన్న పాల్గొన్నారు.

# ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వికసిత భారత సంకల్ప యాత్ర పర్యవేక్షణ అధికారి కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం నగరంలో వికసిత భారత సంకల్ప యాత్ర పర్యవేక్షణ అధికారి కిరణ్‌కుమార్ పర్యటించారు. సంకల్ప యాత్ర జరుగుతున్న తీరును పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ పోషణ్ అభియాన్ 2.0లబ్ధిదారుల శ్రీమంత కార్యక్రమంలో పాల్గొని వారికి సారెను అందించారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను కలిసి వారితో మాట్లాడటం తనకెంతో ఆనందం కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, పట్టణ పేదరిక విభాగ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

సూర్య



# కర్నూలులో ముస్లిం మైనార్టీ గర్జన

**– మైనార్టీల హక్కుల సాధనకు నిరంతరం పోరాటం**

**– ఎస్ఎంబీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ షేక్‌మహబూబ్‌బాష**

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం త్వరలో కర్నూలు నగరంలోని ఎస్టీబీసీ కళాశాల మైదానంలో ముస్లిం మైనార్టీల గర్జన నిర్వహిస్తున్నట్లు ఎస్ఎంబీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ షేక్‌మహబూబ్‌బాష వెల్లడించారు. శనివారం నగరంలో ఏర్పాట చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లిం మైనార్టీ హక్కులకు భంగం కలుగుతోందని, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాట చేసే ప్రత్యేక కమిటీని త్వరలో నియమిస్తున్నట్లు తెలిపారు. అన్యాక్రాంతం అవుతున్న ముస్లిం మైనార్టీ ఆస్తుల పరిరక్షణకు పోరాటం సాగించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చట్టసభల్లో ముస్లిం మైనార్టీలకు సాముచిత స్థానం కల్పించాలన్నారు. ముస్లిం మైనార్టీలకు పార్టీ టికెట్లు ఇచ్చే పార్టీలకే పార్టీలకు అతీతంగా మద్ధతు ఇస్తామన్నారు. ముస్లిం మైనార్టీ నాయకులు రిటైర్డ్ తహసీల్దార్ రోషనాలి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు అనేక సమస్యలు ఉన్నాయన్నారు. వారి సంక్షేమం కోసం ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి నిధులు ఖర్చు చేయడం లేదన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు లేవన్నారు. 15సూత్రాల పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందన్నారు. ముస్లిం, మైనార్టీలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు సౌకర్యం కల్పించడం లేదన్నారు. వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ బాష మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలకు మేలు చేసే వారిని ఎన్నుకుంటామన్నారు. ముస్లిం మైనార్టీలకు సహకరించే వారికే తమ సామాజిక వర్గం మద్ధతు ఇస్తుందన్నారు.



మాట్లాడుతున్న షేక్ మహబూబ్‌బాష

## ఇంటింటికి అయోధ్య అక్షింతలు...

**కషాయ జెండాలు**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** హిందూవులంతా తమ ఇళ్ళకు కషాయ జెండాలను ఆవిష్కరించుకోవాలని ఈనెల 22వ తేదీ శ్రీరామ జన్మభూమిలో శ్రీరాముడును ప్రతిష్టిస్తుండడంతో ప్రతి ఒక్కరూ ఆ రోజు భక్తిభావంతో కుటుంబ సమేతంగా శ్రీరామ నామ జపాన్ని పఠించాలని సమరసత సేవా ఫౌండేష్ నగర కన్వీనర్ చింతలపల్లె వాసు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని అరుంధతినగర్‌లో ఇంటింటికి అయోధ్య అక్షింతలు, కషాయ జెండాలను 200 ఇళ్ళకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈహిందూ పండుగలో వార్డు కన్వీనర్ పుల్లా నరసింహ, శ్రీజంబులా పరమేశ్వరీ దేవస్థానం పూజారి ఎల్లప్ప, నరేంద్ర, నంద్యాల సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ రమేశ్, సుబ్బారావు, బాలవీరయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సేవలు కులమతాలకతీతం

**– డాక్టర్ మల్లెల ఆల్‌ఫ్రేడ్ రాజుకు మఠం పీఠాధిపతి ఆశీస్సులు**

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** ఆల్ ఇండియా కౌన్సిల్ (ఏఐసిసి) రాష్ట్ర కార్యదర్శి మల్లేల గ్రూపు అధినేత, డాక్టర్ మల్లేల ఆల్‌ఫ్రేడ్ రాజు మతసామరస్యాన్ని కాపాడుతూ... కులమతాలకతీతంగా సేవలు అభినందనీయమని మంత్రాలయం శ్రీశ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు పేర్కొన్నారు. శనివారం రాఘవేంద్ర స్వామి మఠంలో మల్లేల ఆల్‌ఫ్రేడ్ రాజు మైసూరుకు చెందిన శ్రీనివాస కళ్యాణ సేవా సమితి, సప్తర్షి సౌహర్ధి పటిన కో- ఆపరేటివ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పీఠాధిపతుల చేతులమీదుగా 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి డాక్టర్ మల్లేల ఆల్‌ఫ్రేడ్ రాజును శాలువ కప్పి పూలమాలలు వేసి మెమోంటో అందజేసి మంత్రోశ్చరణలతో ఆశీర్వాదించారు. ఆల్‌ఫ్రెడ్ రాజు క్రైస్తవుడు అయినప్పటికీ బ్రాహ్మణుడైన తన మిత్రుడు గురురాజతో స్నేహం కలిగి ఉండడంతో బ్రాహ్మణులలో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో విప్రబాండ్ పేరుతో వెంచర్ వేసి బ్రాహ్మణులకు సులభతరంగా సరసమైన ధరలకు ప్లాట్లు ఇచ్చారని, 2009లో వరదలు సంభవించి మంత్రాలయం నీటమునిగి అతలాకుతలమైనప్పుడు ఆల్‌ఫ్రేడ్ రాజు ఉండి వరద బాధితులకు అందించిన సహాయం పుణ్యగడ్డ మంత్రాలయం ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని గుర్తు చేశారు. మల్లేల ఆల్‌ఫ్రేడ్ రాజు కులమతాలకతీతంగా సేవలను మరింతగా విస్తరింపజేసి మన మతం, మానవత్వం అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని, ఆయనకు రాఘవేంద్రస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ఫ్రేడ్ రాజు మిత్రబృందం గురురాజ్, ఎంఎస్ బసవన్న, సుబ్బన్న, రంగారావు, బి.ఆర్ నాగేష్, రాధాకృష్ణ, మహాదేవప్ప, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మఠం పీఠాధిపతి

# మహిమ గల దేవుడు తాండవ మల్లేశ్వరస్వామి



తాండవ మల్లేశ్వర స్వామి ఆలయం

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కొత్తపల్లిలో వెలిసిన తాండవ మల్లేశ్వర స్వామి మహిమ గల దేవుడుగా విరాజిల్లుతున్నాడు. ఈ ఆలయానికి ఎంతో చరిత్ర ఉన్నది. సుమారు 5 వేల సంవత్సరాల క్రితం ఈ ఆలయంను నిర్మించినట్లు పూర్వికులు తెలుపుతున్నారు. జనమేయ మహారాజు కాలంలో ఈ ఆలయం నిర్మితమైనట్లు శాసనాల ద్వారా తెలుస్తుంది. శ్రీశైలంలో ఉన్న శివలింగాన్ని తాండవ మల్లేశ్వర స్వామి ఆలయంలో వెలిసిన శివలింగం పోలి ఉంటుంది. అందువల్ల ఈ ఆలయంలో వెలిసిన శివలింగానికి ప్రత్యేక చరిత్ర ఉంది. ఈ ఆలయంలో పూజలు నిర్వహించినట్లు వారు కోరుకున్నది జరుగు తున్నట్లు భక్తులు తెలిపారు. ఈ మల్లేశ్వర స్వామిని ప్రతిఒక్కరు భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. ఈ తాండవ మల్లేశ్వర స్వామి ఉత్సవాలను ప్రతి ఏడాది కొత్తపల్లి గ్రామంలో ఘనంగా సంక్రాంతి పండుగకు నిర్వహి స్తారు. పలు గ్రామాల ప్రజలు వచ్చి పూజలు నిర్వహిస్తుంటారు.

**14 నుంచి ఉత్సవాలు ప్రారంభం**

కొత్తపల్లిలో వెలిసిన తాండవ మల్లేశ్వర స్వామి ఉత్సవాలు ఈ నెల 14 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. 14న స్వామి వార్లకు బిందె సేవ, గణపతి పూజ, అంకురార్పణ ఉంటుందని అన్నారు. 15న తాండవ మల్లేశ్వర స్వామికి, పార్వతీదేవికి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. 16న ప్రబోత్సవం, 17న ఉత్సవమూర్తులకు పల్లకి సేవ, పార్వేట కార్యక్రమాలతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తరలిరానున్నారు.

## వైద్య రంగంలో

# మరింత మెరుగైన వైద్య సేవలు

**– రూ.కోటితో బాలల సత్వర కేంద్రం ప్రారంభం**



చిన్నారికి వైద్య పరీక్ష చేస్తున్న విధానాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రధానంగా విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధి చేపట్టేందుకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి అన్నారు. శనివారం నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రూ. 5కోట్ల 11లక్షలతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శిల్పా రవితో పాటు ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఇందులో భాగంగా సర్వజన ఆసుపత్రిలో రూ.కోటితో నూతనంగా నిర్మించిన బాలల సత్వర చికిత్స కేంద్రం, మెడికల్ కళాశాలలో రూ.కోటి 50లక్షలతో లెక్చరర్ హాల్, నూతన ఓపీ రిజిస్ట్రేషన్ సెంటర్లను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, దృశ్యకళల డైరెక్టర్ సునీత, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళరెడ్డి, చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వరప్రసాద్, డీసీహెచ్ఎస్ డాక్టర్ జఫరుల్లా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ మహబూబ్‌బాషా, కౌన్సిలర్లు సమద్‌తబ్రేజ్, వైసీపీ నాయకులు రహంతుల్లా, శివనాగిరెడ్డి, జలీల్‌బాషా, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రధానంగా విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధి చేపట్టేందుకు అత్యధిక ప్రాధాన్యత వహించారన్నారు. వైద్య రంగంలో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు దాదాపుగా రూ. 5కోట్ల 11లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. రూ.కోటి 6లక్షలతో నూతనంగా నిర్మించిన బాలల సత్వర చికిత్స కేంద్రం, మెడికల్ కళావాలలో రూ.కోటి 50లక్షలతో లెక్చరర్ హాల్, నూతన ఓపీ రిజిస్ట్రేషన్ సెంటర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, అలాగే స్పెషలిస్టు వైద్యులు, వైద్య సిబ్బందిని అన్ని వేళలా అత్యవసర సేవలను అందించేందుకు అందుబాటులో ఉంచామన్నారు. నేడు జరుగుతున్న వైద్య సేవల గురించి ప్రజలకు వీడియోల ద్వారా పలు మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించి వైద్య సేవల వినియోగం చేసుకొనేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య సేవల్లో భాగంగా ప్రతి 50వేల మంది జనాభా కలిగిన పట్టణ ప్రాంతాల్లో వైయస్సార్ అర్బన్ సెంటర్లను ఏర్పాటు చేశామని సీహెచ్‌సీల నిర్మాణం చేపడుతున్నామన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించేందుకు చర్యను తీసుకుంటామని తెలిపారు. జగనన్న సురక్ష అనే బృహత్తర కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి ముందస్తుగా చికిత్సలను అందించేందుకు కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3వేలకు పైగా ఉన్న రోగాలకు చికిత్సలు,చ ఉచిత ఆపరేషన్లను నిర్వహిస్తున్నామని అందుకు గాను రూ. 25లక్షల వరకు వైద్య చికిత్సలు వినియోగించుకొనే సౌలభ్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. భవిష్యత్తులో నంద్యాలలోనే అన్ని చికిత్సలకు వైద్య సేవలను అందించే రీతిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు.



ఓపి విభాగాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా



చిన్నారులకు సంబంధించి వైద్యులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి



ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా నిర్మించిన ఓపీ, బాలల సత్వర చికిత్సా కేంద్ర శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు



మాట్లాడుతున్న గౌరుచరితారెడ్డి

## సీఎం జగన్ బీసీలను మోసం చేశాడు

### – టీడీపీ పాణ్యం ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** బీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని టీడీపీ పాణ్యం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శనివారం కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో గౌరుచరితారెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీలకు అండగా నిలిచే పార్టీ ఏదైనా ఉందంటే అది టీడీపీ మాత్రమేనన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. బీసీలు టీడీపీకి ఎప్పటికీ అండగా ఉంటారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలు టీడీపీకి అండగా నిలిచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, టీడీపీ నాయకులు ప్రజావైద్యశాల మల్లికార్జున, కృష్ణయాదవ్, కాసాని మహేష్‌గౌడ్, ప్రభాకర్‌యాదవ్, జవ్వాజి గంగాధర్‌గౌడ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, వాకటి మాదేష్, సర్పంచ్ సహారా, సర్పంచ్ పద్మావతి, రామక్రిష్ణ, కేతూరు మధు, ధనుంజయ, రమణ, రంగస్వామి, కరీం, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, బోయ రామక్రిష్ణ, బోయ గోవిందు, రాంబాబు, అమర్‌నాథ్‌గౌడ్, వలసల రామక్రిష్ణ, పీజీ వెంకటేశ్వర్లు, శివరాజ్, జిల్లెల శ్రీరాములు, తిరుపాలు, రామాంజనేయులు, శేషగిరి పాల్గొన్నారు.

## విరుపాక్షి అన్నను ఆలూరు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం

**చిప్పగిరి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా చిప్పగిరి విరుపాక్షి ని నియమించడం పట్ల ఆలూరు నియోజకవర్గంలోని పలు మండలాల వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం అరికెర,కామినేహాల్,ఆస్పరి తదితర గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు కొనంకి జనార్ధన్ నాయుడు, వీరేశ్, పెద్దహుతురు, హులేబీడు వైసీపీ నాయకులు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగనన్న ఆలూరు ఐయోజకవర్గంలో ప్రజాదరణ ఉన్న విరుపాక్షి అన్న కు ఆలూరు టికెట్ కేటాయించడం పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేశారు. చిప్పగిరి జడ్పిటిసిగా రెండేళ్లు కూడా పూర్తి కాకుండానే ఎమ్మెల్యే టికెట్ రావడం ఆయన వైసీపీ పార్టీకి చేసిన సేవలను గుర్తించి జగనన్న కొత్త నాయకుడికి అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లో ఆలూరు లో ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా వైసీపీ అభ్యర్థి విరుపాక్షి అన్నను గెలిపించుకుందామని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు నాగప్ప,ఓబులేసు, లోకనాథ్,మల్లికార్జున,సేకన్న,రామాంజిలు పాల్గొన్నారు



ఆలూరు వైసిపి సమన్వయకర్త విరుపాక్షిని సన్మానిస్తున్న వైసిపి న్యాయకులు

## ప్రజా సంక్షేమమే టిడిపి ధ్యేయం

### టిడిపి నాయకుడు బొగ్గుల దస్తగిరి

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజల సంక్షేమమే టిడిపి ధ్యేయమని టిడిపి నాయకులు బొగ్గుల దస్తగిరి అన్నారు. మండలంలోని పులకుర్తి,కల్లపరి,మెరుగుదొడ్డి గ్రామాల్లో శనివారం బాబు షూరిటీ భవిశ్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. మాప్రియతమనాయకులు చంద్రబాబునాయుడు సారద్యంలో, ఎదురూరు విష్ణవర్ధన్‌రెడ్డి నాయకత్వంలో బాబు షూరిటీ భవిశ్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ సియం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని, నారా చంద్రబాబునాయుడు సియంగా చేసిన సమయంలో జరిగిన అభివృద్దే తప్ప ప్రస్తుత సియం జగన్ చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందన్నారు. సియంగాక ముందు వైయస్ జగన్ పలికిన మాటల్లో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ వదుతామని ప్రగల్బాలు పలికి ముఖ్యమంత్రి కాగానే నిరుద్యోగ యువతను నట్టేట ముంచారని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. అదికారంలోకి రాగానే వివిధ పన్నుల రూపంలో ప్రజలనడ్డివిరుప్తున్నారని,రాష్ట్రం ఆర్ధికంగా వెనుకబడిందని అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ వైసిపి పార్టిని సాగనంపితేనే రాష్ట్రప్రజలు సుఖంగా ఉంటారని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశంపార్టికి అండగా నిలబడి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. తెలుగుదేశంపార్టి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పులకుర్తి టిడిపి నాయకులు త్రివేది, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



పులకుర్తి గ్రామంలో బాబు శృతి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం బొగ్గుల దస్తగిరి

## జయహెూ బిసితో టీడీపీ వైపు మొగ్గు చూపుతున్న బిసిలు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఇటీవల తెదేపా అధినేత చంద్రబాబునాయుడు బిసిలో ఆత్మస్థైర్యాన్ని నింపడానికి జయహెూ బిసి కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జయహెూ బిసి కార్యక్రమంలో గ్రామ టిడిపి బిసి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని తమకు తెదేపా పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే బిసిలను గుర్తించి వారికి కార్పొరేషన్ లు ఏర్పాటు చేశామని చెప్పుకుంటున్న వైసీపీ ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదని తెదేపా హయాంలో బిసి లకు ఆదరణ పథకం పేరుతో అన్ని రకాల వృత్తి పరికరాలు అందించారని వైఎస్ సర్పంచ్ రంగన్న,మాజీ ఎంపిటిసి గోపాల్,వార్డు మెంబర్ లు మంగయ్య, జలందర్,ఈరన్న,నెట్టేకల్, ఉసేని లు అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిసి లలో అత్యధికంగా ఉండే కులాలు టిడిపి వైపు మొగ్గు చూపుతున్నాయని అన్నారు. అలాగే బిసిలను గుర్తించి గతంలో జడ్పి చైర్మన్,ఎంపి,ఎమ్మెల్యే,మార్కెట్ యార్డు చైర్మన్ తదితర పదవులను ఇచ్చిందని అన్నారు. అంతకుముందు వైఎస్ సర్పంచ్ మేకల రంగన్న భార్య రాజేశ్వరి,గొల్ల లక్ష్మి లు కోట్ల సుజాతమ్మ ను పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోట్లసుజాతమ్మ ను సన్మానిస్తున్న
వైఎస్ సర్పంచ్ రంగన్న,రాజేశ్వరి దంపతులు

### 21వ వార్డులోని ప్రజలతో ఎమ్మెల్యే సోదరి

## అవంతిక రెడ్డి ఆత్మీయ పలకరింపు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నాని విజయం కోసం ఆయన సోదరి అవంతిక రెడ్డి ప్రముఖ న్యాయవాది సరితా రెడ్డి తో కలిసి గడపగడపకు వెళ్లి ఆత్మీయంగా గడపదారులను పలకరిస్తున్నారు. శనివారం పట్టణంలోని 21వ వాటిలోని విద్యానగర్, చలమయ్య వీధిలలో ఆమె ఇంటింటికి వెళ్లి గడపదారులతో ఆత్మీయంగా మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సోదరుడు గంగుల నాని ఎమ్మెల్యే అయ్యాక పట్టణంలో చేసిన అభివృద్ధి సంక్షేమాల గురించి వారికి వివరించారు. వైకాపా ప్రభుత్వంలో ఆ కుటుంబానికి జరిగిన లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలో శాసనసభకు జరిగే ఎన్నికల్లో తన సోదరుడు గంగుల నాని నీ మళ్లీ గెలిపించాలని ఆమె వారిని కోరారు. ఆమె వెంట కౌన్సిలర్లు గొట్లూరు సుధాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.



గంగుల అవంతిక ఆత్మీయ పలకరింపు

# అభ్యర్థిత్వం... టెన్షన్... టెన్షన్

- నంద్యాల జిల్లాను తాకని వైసీపీ అధిష్టానం
- నందికొట్కూరుపై మాత్రమే చర్చ
- వారసులకు ఈసారి అవకాశం లేనట్టే!
- అందరూ ఎమ్మెల్యేలు సేఫేనా!

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో:** జిల్లాలోని వైసీపీ ఎమ్మెల్యేలలో టెన్షన్ వాతావరణం నెలకొంది. సార్వత్రిక ఎన్నికలు సమీపస్తున్న నేపథ్యంలో వైసీపీ అధిష్టానం రాష్ట్ర వాప్తంగా ఇంచార్జిల మార్పుకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మూడు జాబితాలను విడుదల చేసింది. అందులో కొన్ని నియోజక వర్గాల్లో ఇంచార్జిలను ప్రక్కన పెట్టి కొత్త ఇంచార్జిలను నియమించింది. ఇప్పటి వరకు నంద్యాల జిల్లాను వైసీపీ అధి ష్టానం తాకలేదు. జిల్లాలోని నంది కొట్కూర్ నియోజకవర్గం పై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఆళ్లగడ్డ నియోజకవర్గంపై చర్చకు వచ్చినా ఎమ్మెల్యే బ్రిజేంద్రారెడ్డికే అధిష్టానం స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. రానున్న ఎన్నికల్లో వారసులను రంగంలోకి దింపాలని ఒకరిద్దరు ఎమ్మెల్యేలు అధిష్టానం ముందు ప్రతిపాదన ఉంచినట్లు తెలుస్తోంది. అయితే ఈ సారి వారసులకు అవకాశం లేనట్టే కనిపిస్తోంది. నందికొట్కూరు మినహా మిగిలిన నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అందరూ సేఫే అన్న సంకేతాలు అధిష్టానం నుంచి వచ్చినట్లు తెలుస్తోంది. త్వరలో నాల్గవ జాబితాను విడుదల చేసేందుకు అధిష్టానం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో జిల్లాలోని ఎమ్మెల్యేలలో టెన్షన్ వాతావరణ కనిపిస్తోంది. ఇక పోతే పార్లమెంటు అభ్యర్థిత్వంపై మైనార్టీ అంశం గత పదిరోజుల నుంచి రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మైనార్టీ అభ్యర్థిత్వంపై ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, డా.నౌమాన్, మైనార్టీ సలహాదారు హబిబుల్లా, జిల్లా జెసిఎస్ కో ఆర్డినేటర్ బాబులాల్‌తోపాటు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు మాజీ ఛైర్మెన్ ఖాదర్ బాషా, సినీ నటుడు ఆలీ పేర్లు వినిపిస్తున్నాయి. జిల్లా



వైసీపీ నేతల్లో రోజు రోజుకు పెరుగుతున్న టెన్షన్ వాతావరణపై మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

గత ఎన్నికల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాను అప్పటి ప్రతిపక్ష వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. ఇద్దరు ఎంపిలతో పాటు 14 మంది ఎమ్మెల్యేలలో ఒకరిద్దరు మినహా మిగిలిన ఎమ్మెల్యేలు భారీ మెజార్టీతో గెలుపొందారు. నంద్యాల జిల్లాలో నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, పాణ్యం, డోన్, శ్రీశైలంతో పాటు ఎస్సీ నియోజకవర్గమైన నందికొట్కూరులో వైసీపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాల నుంచి ఆయా ఎమ్మెల్యేలు తమ వారసులకు అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరినట్లు ప్రచారం జరిగింది. రానున్న ఎన్నికలు అధికార, ప్రతిపక్షాలకు ప్రతిష్టాత్మకంగా మారడంతో ఈసారి ఇరు పార్టీలు ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో ఆ ఎమ్మెల్యేల ప్రతిపాదనను వైసీపీ అధిష్టానం తోసిబుచ్చినట్లు విశ్వసనీయంగా తె లుస్తోంది. అధికార వైసీపీ నియోజకవర్గాల వారిగా గెలుపు గుర్రాలను అన్వేషిస్తుంది. ఇందుకు ఆ పార్టీ నిర్వహించిన సర్వే, తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ మార్పు ఖాయంగా కనిపిస్తోంది. అయితే అధిష్టానం ఇప్పటివరకు ఎమ్మెల్యేను పిలిపించుకొని మాట్లాడలేదు. నియోజకవర్గ సమన్వయకర్త బైరెడ్డి సిద్ధారరెడ్డిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పిలుపించుకొని మాట్లాడారు. ఆ సమయంలో మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామిరి ఆయన వెంట తీసుకొని వెళ్లారు. అంతకంటే ముందు కడప జిల్లాకు చెందిన డా. సుధీర్ నందికొట్కూరు అభ్యర్థిత్వంపై ముఖ్యమంత్రిని కలిశారు. నంద్యాల, శ్రీశైలం, పాణ్యం, బనగానపల్లె, డోన్ నియోజకవర్గాల నుంచి ప్రస్తుత ఎమ్మెల్యేలనే మరోసారి ఎన్నికల బరిలో దింపేందుకు అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష టిడిపి నంద్యాల ఇంచార్జి భూమా బ్రహ్మానందరెడ్డిని తప్పించి మైనార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఫరూక్‌ను ఇంచార్జిగా ప్రకటించింది. టిడిపి మైనార్టీ అభ్యర్థిని తెరపైకి తేవడంతో వైసీపీ మైనార్టీ అభ్యర్థిత్వంపై సర్వే చేపట్టినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇకపోతే నంద్యాల జెడ్‌పిటిసి గోకుల్ కృష్ణారెడ్డి స్థానిక అంశాన్ని తెరపైకి తెచ్చి అవకాశం కల్పించాలని అధిష్టానంపై వత్తిడి తె స్తున్నట్లు తెలుస్తోంది. అధిష్టానం నుంచి నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డికి ఏలాంటి పిలుపు లేకపోవడంతో ఆయన వైపే మొగ్గు చూపుతున్నట్లు స్పష్టం అవుతోంది. మరి మైనార్టీ అభ్యర్థిత్వంపై పార్టీ చేపట్టిన సర్వేలు ఏలాంటి ఫలితాన్ని ఇస్తాయో చూడాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బ్రిజేంద్రారెడ్డి తాజాగా అధిష్టానాన్ని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. నియోజవకర్గ అంశాలపై అధిష్టానం పెద్దలను కలిసినట్లు ఎమ్మెల్యే వర్గీయులు చెబుతున్నారు. వైసీపీ అధిష్టానం పెద్దలు ఎమ్మెల్యేతో రెండు రోజులు రెండు దఫాలుగా మాట్లాడటంతో మార్పు అంశంపై జిల్లాలో చర్చకు దారితీసింది. నంద్యాల పార్లమెంటు అభ్యర్థితంపై రోజుకు ఒక పేరు వినిపిస్తోంది. ప్రస్తుతం ఎంపిగా పోచా బ్రహ్మానంద రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నంద్యాల పార్లమెంటు పరిధిలో మైనార్టీ ఓట్లు సుమారు 3.50లక్షల ఓట్లు ఉండటంతో మైనార్టీ అభ్యర్థిత్వంపై సర్వే చేపట్టినట్లు తెలుస్తోంది. జిల్లాలోని మైనార్టీ నేతలు మార్పు అంశం పరిశీలిస్తే తమకు అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరుతున్నారు. ఇసాక్‌బాష, బాబులాల్, ఖాదర్‌బాష, డా.నౌమాన్‌లు అధిష్టానం పెద్దల దృష్టికి తమ ప్రతిపాదనలను తీసుకొని వెళ్లినట్లు తెలుస్తోంది. అయితే సినీ నటుడు అలీ పేరు ప్రసార సాధానాల్లో ప్రచారం సాగుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో దాదాపు పాపులే బరిలో దిగే అవకాశాలు క నపిస్తున్నాయి. అధిష్టానం నంద్యాల జిల్లా జాబితను విడుదల చేసే వరకు ఎమ్మెల్యేలు టెన్షన్...టెన్షన్ పడక తప్పని పరిస్థితులు కనిపిస్తున్నాయి.

సూర్య



# రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది

## – అధికార పార్టీకి బుద్ధి చెప్పండి

## – బిసిపై రాష్ట్ర సమన్వయ సారధి కౌలుట్ల యాదవ్



**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, అధికార పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని భారత చైతన్య యువజన రాష్ట్ర సమన్వయ సారధి కౌలుట్ల యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పుంగనూరులో జరిగే ధర్మ పోరాట సభను శుక్రవారం అడ్డుకొని భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ మీద పోలీసులు దురుసుగా ప్రవర్తించడం హేయమైన చర్య అన్నారు. నిజాయితీగా పని చేస్తున్న పోలీస్ అధికారులు విధి నిర్వాహణలోభాగంగా, అధికార పార్టీకి చెందిన కొంతమంది నేతల చేత దాడులకు గురయ్యారన్నారు. పుంగనూరులో ఇప్పటికే ఓటమి భయం పట్టుకొందని విమర్శించారు. కార్యకర్తలను చెప్పుతో కొట్టిన పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# భారత్ న్యాయయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



భారత్ న్యాయయాత్ర పోస్టర్లను విడుదల చేస్తున్న ఏపీ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతలమోహన్‌రావు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో యువ నాయకులు రాహుల్‌గాంధీ చేపట్టబోయే భారత్ న్యాయయాత్రను దిగ్విజయంగా చేయాలని పోస్టర్లను ఏపీ కాంగ్రెస్ కమిటీ డాక్టర్ చింతలమోహన్‌రావు, వాసు, తదితరులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మోహన్‌రావు, చింతలయ్యలు మాట్లాడుతూ ప్రతి ఒక్క సామాన్యునికి న్యాయం చేకూరేలా ఒక పోరాటం చేయాలనే ఉద్దేశంతో మన యువ నాయకుడు రాహుల్‌గాంధీ 85జిల్లాల్లో 14రాష్ట్రాల మీదుగా సుమారుగా 6,200కి.మీ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. భారత్ జోడో యాత్ర తరువాత రెండో యాత్రగా ఆయన మొదలుపెట్టబోతున్నారన్నారు. ఈకార్యక్రమంలో ప్రసాద్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్‌ఖాన్, కరాటే బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఆనందరావు, మైనారిటీ నాయకులు అహమ్మద్, ఫారుక్, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ బీమా ప్రజలకు వరం



ఆర్థికసహాయం అందజేస్తున్న వైకాపా నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు సహజమరణం వంటి వాటివల్ల చనిపోయిన బాధితుల కుటుంబానికి వైయస్ఆర్ భీమా ఓ వరంలాంటిదని అగసనూరు సర్పంచ్ వడ్డే ఉలిగయ్య, మాజీ సర్పంచ్ ఆకాష్‌రెడ్డి అన్నారు. శనివారం అగనూరు గ్రామంలో దాసరి సురేష్ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. చనిపోయిన వ్యక్తిపేరుమీద వైయస్ఆర్ భీమా నమోదుచేయడంతో లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ మంజూరయినట్లు తెలిపారు. అంత్యక్రియలకుగాను ఆయన కుటుంబానికి 10వేల రూపాయలు భార్య గీతకు అందజేశారు. ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, మురళీరెడ్డి ఆదేశాల మేరకు ఆర్థికసహాయం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గొర్లి శివయ్య, చిన్నముతి ఉలిగయ్య, హనుమప్ప, నర్సయ్య, భీమన్న, బాబురెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

# రాజకీయ అధికారం కోసం సన్నద్ధం కావాలి

## – మత్స్యకార సహకార సంఘం నాయకులు




సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** సంప్రదాయ బెస్త మత్స్యకార కుల బంధావులు బానిసత్వ బంధాలు తెంచుకొని రాజకీయ అధికారం కోసం సన్నద్ధం కావాలని మత్స్యకార సహాకార సంఘం నాయకులు కత్తి హనుమంత రావు, కోదండలు పేర్కొన్నారు. శనివారం మంగళ ఆంజనేయ స్వామి దేవాలయంలో సంఘాల ఆధ్వర్యంలో రౌండు టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు దస్తగిరి నాయుడు మాట్లాడుతూ, నాటి నుండి నేటి వరకు బెస్త కులానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సి, ఎంపి సీటు ఇవ్వని దుస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయన్నారు. రాజకీయ పార్టీలు కళ్లు తెరిపించాలని, బెస్తల ఐక్యమత్యంతో ఏమిటో చూపించాలన్నారు. టిక్కెట్లు కేటాయించనిపక్షంలో ఇండిపెండేంట్లుగా పోటీ చేసి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధణాపురం శేషన్న, న్యాయవాది నరసింహులు, ఆయిల్ ప్రకాష్, జయ సూర్య, చిగిళి మల్లికార్జున, ఆలూరు గోవిందు, డాక్టర్ వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులుగా తెలుగు వీరేష్

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ల్లాలో ఇటీవల జరిగిన మత్స్యకారులు సొసైటీకి జరిగిన ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గంలో పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్న తుంభళం గ్రామానిక చెందిన తెలుగు వీరేష్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. చిన్న తుంభళం గ్రామం చెరువు సొసైటీ సభ్యులు 175మంది సభ్యులు కలసి చెరువు సర్పంచ్ గా తెలుగు వీరేష్ ను ఎన్నుకోవడం జరిగిందని అయితే జిల్లాలో 125చెరువు సర్పంచ్ లు కలసి జిల్లా మత్స్య కారులు కలిసి అధ్యక్షుడు. ఉపాధ్యక్షులను ఎన్నికోవడం జరిగిందని అయన తెలిపారు.

# అభ్యర్థులు ఎవరున్నా వైకాపా గెలుపే ధ్యేయంగా పని చేస్తాం



మాట్లాడుతున్న వైకాపా నాయకులు

**దేవనకొండ మేజర్ న్యూస్ :** వైకాపా అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైకాపా అభ్యర్థులుగా ఎవరిని నియమించినా అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పని చేస్తామని వైకాపా దేవనకొండ యంపిటిసి సభ్యులు తపాలా శ్రీనివాసులు నాయుడు మరియు నాయకులు పొట్లపాడు కేశన్న,వెలమకూరు ధనుంజయులు అన్నారు.శనివారం స్థానిక యంపిడిఒ కార్యాలయం ఆవరణం నందు వారు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రానున్న ఎన్నికలలో 175 అసెంబ్లీ స్థానాలలో వైకాపా గెలుపు చూడాలనే సంక ల్పంతో కొన్ని జిల్లాలలో ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులను మారుస్తున్నట్లు అందరికీ తెలిసిన విషయమే.ఇందులో బాగంగానే బిసి సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పిస్తూ కర్నూలు ఎంపి,అలూరు నియోజకవర్గ ఇన్చార్జీ అభ్యర్థులుగా గుమ్మనూరు జయరాం మరియు విరుపాక్షిని ప్రకటించడం జరిగింది.కాబట్టి వైకాపా నాయకులు,కార్యకర్తలు రానున్న ఎన్నికలలో మన అభ్యర్థుల గెలుపుతో పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని చూడాలనే కసితో పని చేసి వైకాపా అభ్యర్థులను గెలుపించుకోవాలంటే ప్రతి ఒక్క వైకాపా నాయకులు, కార్యకర్తలు కలిసి మెలసి రావాలని వైకాపా గెలుపే ధ్యేయంగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రంగన్న,హనీఫ్ బాష,గుండ్లకొండ హనుమంతు,సుధర్శన్ రెడ్డి,జనార్దన్,వడ్డె అంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతోనే... ఎపిఎల్ క్రీడా పోటీలు : ఎమ్మెల్యే శిల్పా

## – కెపిఎల్ క్రీడలంటే చిన్నవనుకున్నా... చూస్తే ఆనందంగా ఉంది



కార్తీక్ ప్రీమియర్ లీగ్ క్రీడలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కార్తీక్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్నారని, నామకవాస్తిగా జరిగే చిన్నక్రీడలనుకున్న, కాని ఇక్కడి వచ్చి నిర్వహణను చూస్తే ఇంత పెద్దవని ఊహించలేకపోయానని, సేవా దృక్పథంతో యువకిషోరం శిల్పా కార్తీక్ రెడ్డి క్రీడలు నిర్వహించడం సంతోషంగా ఉందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతున్న కెపిఎల్ క్రీడలను పరిశీలించేందుకు శిల్పా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక్ ప్రీమియర్ లీగ్ క్రీడలు ఇంత ఆర్భాటంగా పకడ్బందిగా నిర్వహించడం అశ్చర్యంగా ఉందన్నారు. క్రీడలంటే ఏదో చిన్నవిగా జరుగుతుంటాయని భావించా కాని పెద్ద ఎత్తున జరగడం నియోజకవర్గ స్థాయిలో క్రీడా కారులంతా పాల్గొని పండుగా జరుగుతుండడం సంతోషంగా ఉందన్నారు. తండ్రిని మించిన తనయుడుగా కార్తీక్ తనకంటే ఎక్కువగా నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకు ముందున్నారని అన్నారు. నియోజకవర్గంలోని యువతను సన్మార్గంలో నడిపించి వారికి ఉజ్వల భవిషత్‌ను అందించేందుకు క్రీడల ద్వారా ప్రోత్సహించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జిల్లా దివ్యాంగ ఉద్యోగస్తుల అసోసియేషన్ ప్రారంభం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎన్‌జిఓస్ కాలనీలో జిల్లా దివ్యాంగ ఉద్యోగస్తుల అసోసియేషన్‌ను ప్రారంభించడం జరిగిందని దివ్యాంగ ఉద్యోగస్తుల అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగ ఉద్యోగులు అందరూ ఐక్యంగా ఉండి ప్రభుత్వం ఇస్తున్న సదుపాయాలను ఉపయోగించుకొని ఏ సమస్య వచ్చినా సమస్యలను ఎదుర్కోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడు రోజుల ప్రత్యేక సెలవులను మరియు ఆదాయ పన్నులో రాయితీలను కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకుని అనేక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని అన్నారు. దివ్యాంగులు అందరూ కలిసికట్టుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మరహరిరావు, ప్రధాన కార్యదర్శి జారుద్దిన్, కోశాధికారి జలీల్, ఉపాధ్యక్షులు షహనూల్, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న దివ్యాంగ ఉద్యోగస్తుల అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్

# దేవనకొండ సిఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు



**దేవనకొండ మేజర్ న్యూస్ :** దేవనకొండ మండల నూతన సిఐ గా కుంచ శ్రీనివాసులు శనివారం బాధ్యతలు చేపట్టారు.ప్రభుత్వం దేవనకొండ పోలీసు స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడంతో దేవనకొండకు ఇక నుంచి సిఐ అందుబాటులో ఉంటారు.ఇందులో బాగంగానే జిల్లా అదేశాల మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు.ఈ సదర్భంగా సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ నాకు మండలం కొత్తేమో కానీ విధులు కాదని కాబట్టి రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడ విధులు ఎలా చేయాలో ఓ ప్రణాళిక ద్వారా చేపడతానన్నారు.పెద్ద మండలం కాబట్టి ఇక్కడ పరిస్థితులు తెలుసుకునేందుకు కాస్త సమయం పడుతుంది.అందుకు మండల ప్రజలతో పాటు మా పోలీసు సిబ్బంది,విలేఖరుల మండలంలో శాంతి భద్రతలు అదుపు చేసేందుకు నా వంతుగా కృషి చేస్తానన్నారు.మండలంలో ఏ సమస్యలున్నా మద్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా నా దృష్టికి తీసుకురావాలని కోరారు.

# శిల్పా నాయకత్వంలో... సైనికుడిలా పనిచేస్తా

## – వైసిపి పట్టణ ఉపాధ్యక్షులు వరకవి నాగరాజు



పట్టణ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వి.నాగరాజును సన్మానిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గ ప్రజల సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా, ఆపదలో ఉన్నవారి చెంతకు అరక్షణంలో చేరుకొని ఆపన్న హస్తం అందిస్థు సేవకు మారుపేరుగా ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్న శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు శిల్పన్నను ఆదర్శంగా తీసుకొని ఆయన నాయత్వంలో సైనికుడిలా పనిచేస్తానని వైసిపి పట్టణ ఉపాధ్యక్షులు వరకవి నాగరాజు అన్నారు. తనపై నమ్మకంతో వైసిపి పట్టణ ఉపాధ్యక్షులుగా నియమించడంపై హర్షం వ్యక్తం చేస్తు శనివారం వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని కలిసి కృతజ్ఞతాభివందనాలు తెలపగా శాలుతో నాగరాజును శిల్పా సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వైసిపి పార్టీలో శిల్పన్న నాయకత్వంలో పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉటుందని అన్నారు. వైసిపి పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందనే , శిల్పన్న నాయత్వంలో అందరికి అదే శిల్పన్న ధ్యేయమని అన్నారు. తనపై నమ్మకంతో పట్టణ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగిందని, శిల్పనే ఆదర్శంగా పార్టీకోసం, శిల్పన్న గెలుపుకోసం శక్తివంచన లేకుండా సైనికుడిలా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ్ చౌదరి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక నేరస్తుడు..!

## మాజీ ఎమ్మెల్యే బీవీ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆర్థిక నేరస్తుడని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు జగన్ మోహన్ రెడ్డి తీరును, పెత్తందారి పోకడలను వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలే బహిరంగంగా చెబుతున్నారని అన్నారు. జగన్ జేబు సంస్థ సీఐడిని అడ్డం పెట్టుకుని చంద్రబాబు నాయుడుపై కక్ష సాధింపు చర్యలతో పాటు నీలి మీడియాలో అసత్యాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డిపై ఇప్పటికే 38 కేసులు ఉన్నాయని, 43 వేల కోట్ల రూపాయల దోపిడిపై సీబిఐ, ఈడీ చార్జిషీట్లు కూడా వేసిందని, ఈ కేసుల్లో ఇప్పటికి 3,500 సార్లు వాయిదా తీసుకున్న ఏకైక ఆర్థిక నేరస్తుడు జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. 2004లో అప్పుల వల్ల హైదరాబాద్ లో ఉన్న ఇల్లు అమ్ముకునే స్థితిలో ఉన్న జగన్ రెడ్డి 19 ఏళ్లలో రూ.4 లక్షల కోట్లు ప్రజా సంపదను కొల్లగొట్టారన్నారు. జగన్ పాలనలో చంద్రబాబుపై13 అక్రమ కేసులు పెట్టి ఏ కేసుకు ఆధారాలు చూపలేదన్నారు. జగన్ రెడ్డి కేసులపై సాక్షాత్తు గౌరవ జడ్జీలే కీలక వ్యాఖ్యలు చేసిన సందర్బాలు అనేకంగా ఉన్నాయన్నారు. ఎన్ని ఇబ్బందులకు గురి చేసి అక్రమంగా కేసులు పెట్టినా తెలుదేశం పార్టీ భయపడదని, రానున్న రోజుల్లో తగిన మూల్యం జగన్ రెడ్డి చెల్లించుకోక తప్పదన్నారు. ప్రజలు జగన్ రెడ్డి అక్రమాలను, అన్యాయాలను, అవినీతి పాలనను గమనిస్తూనే ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ది చెబుతారన్నారు.

# 104,108 ఉద్యోగులు ఆర్థికమంత్రి బుగ్గనకు వినతిపత్రం



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** 104,108 ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం కలిసి వినతిపత్రాన్ని అందచేశారు. తమ సమస్యలు పరిష్కరించవలసిందిగా మరియు ఉద్యోగ భద్రత కల్పించి, ఆప్కాసు నందు రాష్ట్రంలోని 104,108 ఉద్యోగులను కలపవలసిందిగా ఆర్థికమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్, ప్రసాద్, నాగార్జున, రవి, మదన్మోహన్ రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

# అంగన్వాడిల సమ్మెకు జనసేన పార్టీ మద్దతు



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :**33 రోజుల నుండి అంగన్వాడీల సమ్మెకు డోన్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు చల్లా మద్దిలేటి స్వామి, ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహణ కమిటీ సభ్యుడు వట్టినేల నాగ రాజుల ఆధ్వర్యంలో శనివారం మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు న్యాయపరమైన రూ.26 వేల వేతనం,పీఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని వారి డిమాండ్ లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 2024 ఎన్నికలలో చిత్తూ చిత్తుగా ఓడించి జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వంలో అంగన్వాడి కార్యకర్తలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకుడు మద్దయ్య నాయుడు,నవీన్ కుమార్,మధు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దిలేటయ్య క్షేత్రం ఆదాయం రూ. 2.60 లక్షలు

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటిస్వామి క్షేత్రం శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిమి దర్శించుకున్నారు. తెల్లవారుజామున స్వామిఅమ్మవారికి ఆలయ వేదపండితులు ముఖ్య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేకువ జామున అభిషేకాలు, గండా దీపాలు ,పుట్టు వెంట్రుకలు మొక్కులు చెల్లించుకున్నారు. రూముల బాడుగలు,సేవ టికెట్లు,లడ్డు ప్రసాదాలు, లీజుల వసూళ్లు, మొదలగు వాటి ద్వారా రూ.2,60,290 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈ ఓ డి. పాండురంగారెడ్డి ఆలయ చైర్మెన్ బి.సీత రామచంద్రుడు తెలిపారు.నంద్యాల జిల్లా పాణ్యం మండలం తమ్మరాజుపల్లె గ్రామానికి చెందిన వై.రంగయ్య,శ్రీ ఆంజనేయస్వామి మోడరన్ రైస్ మిల్ వారు దేవస్థాన అభివృద్ధి నిమిత్తం రూ.50 వేలు నగదు విరాళంగా అందచేసినట్లు వారు తెలిపారు.

# రూ.61లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 13వ వార్డులో రూ.26లక్షలతో సీసీ రోడ్డు, మురుగుకాలువలు, 14వ వార్డులో రూ.35లక్షలతో డ్రైనేజీలను శనివారం ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, చైర్‌పర్సన్ మాబున్నీసా, కౌన్సిలర్ విమలమ్మ, కాల్వ సరస్వతి తదితరులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో నంద్యాల పట్టణాభివృద్ధి శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, ప్రతిరోజూ ఏదో ఒక వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేపడుతున్నామన్నారు. ప్రజల సౌకర్యార్థం సొంత స్థలంలో మురికికాలువ ఏర్పాటుకు స్థలం అందించిన శివనాగిరెడ్డి ఉదారతకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. మాటలు చెప్పే వారిని నమ్ముతారా లేదా చేతల్లో పనులు చేసిన వారిని ప్రజలు నమ్ముతారో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. మరో మూడు నెలల కాలంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నంద్యాల నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నిర్ణయాలను తీసుకోవాలని, మోసపు మాటలు చెప్పే నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి పారదర్శకత పాలనకు, మళ్ళీ తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసి చూపెడతామన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ శశికళరెడ్డి, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, రామసుబ్బయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిజాలను, నిర్భయంగా వెలుగులోకి తెచ్చే పత్రిక సూర్య..

## మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

## ప్రతిరోజు సూర్యోదయం ముందే మీ ముందు సూర్య పత్రిక

## పార్టీలకు అతీతంగా వార్తలను ప్రచురిస్తున్న సూర్య పత్రిక



నేటిదినపత్రిక సూర్య క్యాలెండర్ లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, టిడిపి నాయకులు

**ఆలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా నిజాలను నిర్భయంగా వెలికితీసి పాఠకుల ముందు ఉంచే పత్రిక నేటి దినపత్రిక సూర్య అని ఆలూరు టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు.ఈ సందర్భంగా వారు సూర్య దినపత్రిక ఆలూరు తాలూక ఇంచార్జ్ చంద్రమోహన్ యాదవ్,రిపోర్టర్ లు ప్రసాద్,సంజన్న,గ్రామ పెద్దలు లక్ష్మి రెడ్డి,రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి మనేకుర్తి రాజశేఖర్,రాంనాథ్ యాదవ్,మండల అశోక్ యాదవ్,విజయభాస్కర్ గౌడ్,తిప్పయ్య, సుధాకర్ నాయుడు,కృష్ణ యాదవ్,మురళి రెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు ఈరన్నలతో కలిసి నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ లను విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా సూర్య పత్రిక బిసిలను చైతన్య పరుస్తూ గత 17 ఏళ్లుగా వారి సేవలో తరించిందని బడుగు,బలహీన వర్గాల పత్రిక అంటే ఏదయినా ఉందంటే అది సూర్య పత్రిక అని కొనియాడారు.అలాగే బిసి ల కోసం ప్రత్యేక సభలు, సమావేశాలు ఛైర్మెన్ నూకారపు సూర్య ప్రకాష్ రావు ఏర్పాటు చేశారని వారు అగ్రవర్ణాల పత్రికలకు ధీటుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎడిషన్ లు ప్రతి జిల్లాలో స్థాపించి ప్రధాన పత్రికలకు గట్టి పోటీ ఇచ్చారని ఒకానొక సమయంలో సూర్య పత్రిక రంగుల్లో ప్రచురించి మొదటి స్థానంలో దూసుకెళ్లిందని అన్నారు.అలాగే ఆలూరు నియోజకవర్గం లో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపి నిజాలను రాస్తే దాడులు చేసిన ఘటనలు ఉన్నాయని అన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లికార్జున, గోవిందు,అంజినయ్య, వైస్ సర్పంచ్ రంగన్న, సోమన్న, వెంకటేష్, గోపాల్, మురళి, మాణిక్య, యంకన్న, నాగరాజు లు పాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు

# మెల్విన్ జోన్స్ జయంతి

## దివ్యాంగులకు సేవా కార్యక్రమం



జోన్స్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల లయన్స్ క్లబ్, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం సంయుక్త నిర్వహణలో అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో గోళ్ళ రాజేంద్రప్రసాద్ (రాజేష్) సౌజన్యంతో 20వేల రూపాయల విలువ చేసే చంక కర్రలు 20 మంది దివ్యాంగులకు , ఐదు మంది పేద దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ముందుగా మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు పీవీ సుధాకర్ రెడ్డి, కార్యదర్శి సోమేశుల నాగరాజు, కోశాధికారి మామిళ్ల నాగరాజు, జోన్ చైర్మన్ చంద్రమోహన్, జిల్లా చైర్మన్ ఎం.పీ వి. రమణయ్య, ఎలుకూరి మురళీమోహన్,యూసుఫ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మెల్విన్ జోన్స్ స్థాపించిన అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ ద్వారా ప్రపంచంలోని అన్ని దేశాలలో వేలాది క్లబ్బుల ద్వారా లక్షలాది సభ్యుల చేత కోట్లాదిమందికి సేవా కార్యక్రమాలు గత 100 సంవత్సరాలకు పైగా జరుగుతున్నాయని అందులో భాగంగా నంద్యాల లయన్స్ క్లబ్ కూడా 50 సంవత్సరాలకు పైగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నదని, భవిష్యత్తులో కూడా నంద్యాల లయన్స్ క్లబ్, దివ్యాంగుల సంక్షేమ సంఘంతో కలిసి దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ తెలిపారు.

# దివ్యాంగులకు చంక కర్రల పంపిణీ



దివ్యాంగులకు ఉచితంగా చంకకర్రలను పంపిణీ చేస్తున్న లయన్స్ సేవా సంస్థ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి పురస్కరించుకుని గోళ్ళ రాజేష్ సహకారంతో నంద్యాల పట్టణంలోని వికలాంగుల కార్యాలయంలో 20మందికి చంక కర్రలు గోళ్ళ రాజేష్ స్నేహితుడు యేలుకూరి మురళీమోహన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. నంద్యాల లయన్స్‌క్లబ్, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం సంయుక్త నిర్వహణలో అంతర్జాతీయ లయన్స్‌క్లబ్ సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి పురస్కరించుకుని శనివారం రూ.20వేలు విలువ చేసే చంక కర్రలను పంపణీ చేశారు. ఈసందర్భంగా జోన్స్ చిత్రపటానికి దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి నాగరాజు, జోన్ చైర్మన్ చంద్రమోహన్, జిల్లా చైర్మన్ ఎంపివి రమణయ్య, మురళీమోహన్‌రెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ, సుధాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సేవా సంస్థ ద్వారా ప్రపంచంలోని అన్ని దేశాలలో వేలాది క్లబ్బుల ద్వారా లక్షలాది సభ్యుల చేత కోట్లాది మందికి సేవా కార్యక్రమాలు గత 100సంవత్సరాలకు పైగా జరుగుతున్నాయని అందులో భాగంగా నంద్యాల లయన్స్‌క్లబ్ కూడా 50సంవత్సరాలకు పైగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నదని తెలిపారు.

## మౌలాలి స్వామి సరిగెత్తు వేడుకలను

# ఘనంగా నిర్వహించుకుందాం

## – సర్పంచు మాలిక్‌బాషా



పీర్ల చావిడిలో కొలువుదీర్చిన పీర్లు

**గడివేముల, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొర్రపోలూరు గ్రామంలో ఈ నెల 15,16వ తేదీల్లో మౌలాలి స్వామి సరిగెత్తు వేడుకలను అందరం కలిసి ఘనంగా నిర్వహించు కుందామని సర్పంచు మూలింటి మాలిక్‌బాషా ప్రజలను కోరారు. అందరం కలిసికట్టుగా ఉండి ప్రశాంతంగా జీవించాలని అన్నారు.

## ఎం.వి.ఐ అధికారులమంటూ

# ఘరానా మోసం

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్:** ఎం.వి.ఐ అధికారులమని చెప్పి వాహనాలను ఆపి డబ్బులు వసూలు చేస్తున్న వారిని పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. డి.ఎస్.పి వెంకట్రామయ్య శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసి విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆళ్లగడ్డ పట్టణ ఎస్సై వెంకట్ రెడ్డికి రాబడిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం చింతకుంట సమీపాన కాశిరెడ్డి నాయన ఆశ్రమం దగ్గర ముగ్గురు నిందితులు మోటార్ వెహికల్ చెకింగ్ ఆఫీసర్లు చెబుతూ మోసం చేస్తూ వాహనాలు ,వా టి వెహికల్ రికార్డులు అందరికీ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని సమా చారం రావడంతో ఆయన తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లడం డబ్బులు చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేయడం జరిగిం దన్నారు వారి వద్ద నుండి 2200రులు నగదు రెండు సెల్ ఫోన్లు ,టాటా జస్ట్ కారును స్వాధీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. చెడు వ్యసనాలకు బానిసై డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతోనే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ల ము అని మోసం చేయుచున్న దూదేకుల హుస్సేనయ్య ,సగబాలి చిన్న వెంకటేశ్వర్లు ,మరో నింది తున్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. పట్టణ ఎస్ఐ వెంకటరెడ్డి తో పాటు హె డ్ కానిస్టేబుల్ ఉసేని ,పోలీస్ కానిస్టేబుల్ హొంగార్డ్స్ ప్రసాద్, ఓబులేసు,రుద్రుడు లను డిఎస్పి వెంకట్రామయ్య అభినందించారు ఆయనతోపాటు సిఐ రమేష్ బాబు పాల్గొన్నారు.

# వైసీపీ పాలించే హక్కు కోల్పోయింది

- శాసనమండలి మాజీ చైర్మెన్ అబ్దుల్ షరీఫ్
- ముస్లిం మైనారిటీలను జగన్ మోసం చేశారు
- వైసీపీ పాలనలో వక్ఫ్ భూములు అన్యాక్రాంతం
- ముస్లింల అభ్యున్నతి తెదేపాతోనే సాధ్యం
- ఏకతాటిపై నిలబడి తెదేపాను గెలిపిద్దాం
- ముస్లిం మైనార్టీలకు షరీఫ్ పిలుపు
- సుబ్బారెడ్డిని గెలిపించుకుందా : షరీఫ్, మల్లెల రాజశేఖర్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** ఒక్కఛాన్స్ అని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన సిఎం జగన్ అరాచక పాలనతో తాము మోసపోయామని ప్రజలందరూ గ్రహించారని, వైసిపి ప్రభుత్వం పాలించే హక్కును కోల్పోయిందని శాసనమండలి మాజీ చైర్మన్ అబ్దుల్‌షరీఫ్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక సాయి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశానికి శాసనమండలి మాజీ చైర్మన్ అబ్దుల్‌షరీఫ్, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వహీద్‌లు ముఖ్య అతిధులుగా హజరయ్యారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ ముస్లిం ఓట్లతో గద్దెనెక్కిన జగన్ ఎన్‌ఆర్‌సి, త్రిపుల్ తలాక్ లాంటి ముస్లిం వ్యతిరేక బిల్లులకు పార్లమెంట్‌లో మద్దతు తెలిపి ముస్లింలను తడిగుడ్డతో గొంతుకోశారని ఆరోపించారు. కేసుల నుంచి బయటపడటానికి జగన్ బీజేపికి తొత్తుగా మారడని, కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే గతంలో టిడిపి, బీజేపితో పొత్తు కొనసాగించిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వందల కోట్ల విలువ చేసే వక్ఫ్ భూములు వైసిపి ప్రభుత్వంలో అన్యాక్రాంతానికి గురవుతున్నాయన్నారు. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ కోసం 150 ఎకరాలు తెదేపా ప్రభుత్వం కేటాయిస్తే నేడు ఆ భూములు కాజేసేందుకు వైసిపి నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు ద్వారా ముస్లింలను ఆర్థికంగా ఆదుకుంటామన్న వాగ్దానం ఏమైందని సిఎం జగన్‌ను ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వంలో అమలవుతున్న దుల్హన్ పథకాన్ని అడ్డగోలు నిబంధనలతో జగన్ నిర్వీర్యం చేశారని, ఇంగ్లీష్ మీడియంల పేరుతో తీసుకున్న వైసిపి నిర్ణయాల వల్ల ఉర్దూ స్కూల్స్ మూతపడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం, మైనారిటీల అభ్యున్నతి కేవలం ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అందుకే రాబోయే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలందరూ ఏకతాటిపై నిలబడి రాష్ట్రంలో తెదేపాను, డోన్ నియోజకవర్గంలో ధర్మారం మన్నె సుబ్బారెడ్డిని గెలిపించుకునేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న దుర్మార్గుడిని ఓడించి, రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో తెదేపాను, అదేవిధంగా డోన్ నియోజకవర్గంలో ధర్మారం మన్నె సుబ్బారెడ్డిని గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న అబ్దుల్‌షరీఫ్


ముస్లిం నాయకులను, ధర్మారం సుబ్బారెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న ముస్లిం సోదరులు

**అరుదైన వ్యక్తి అబ్దుల్‌షరీఫ్....**

డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకమైన మూడు రాజధానుల ఏర్పాటు బిల్లు మండలిలో ప్రవేశపెట్టకుండా ఆనాడు షరీఫ్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. యావత్ ఆంధ్రప్రదేశ్ గర్వించతగ్గ అరుదైన వ్యక్తి అబ్దుల్‌షరీఫ్ అని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదించాలని ముస్లిం మైనార్టీలను ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఆలంకొండ నభి, అల్లబకాష్, న్యాయవాది అరుణ్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఆలంకొండ మస్తాన్, డిష్ రఫి, నియోజకవర్గ టిడిపి యువనేత ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, బేతంచెర్ల జాకీర్, ఎమ్మెస్ వలి, ఖాజాపీర్, ఐ టిడిపి హుస్సేన్‌పీరా, అజీజ్‌అహ్మద్, ఫయాజ్, సద్దాం, డిష్ వలి, చాంద్‌భాష, నూర్, అలీబా, జలదుర్గం సలాం, మాబుహుస్సేన్, ఇదురుభాష, షాషా, నబి, కాజా, అన్వర్, వసీం, జనసేన నాయకులు బ్రహ్మం, లాల్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డికి యావజ్జీవ శిక్ష తప్పదు

**– కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు బీటీనాయుడు**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై 38కేసులు నమోదయ్యాయని, ఆ కేసులు నిరూపితమైతే ఆయనకు యావజ్జీవ శిక్ష తప్పదని కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బీటీనాయుడు అన్నారు. శనివారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో బీటీనాయుడు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందదర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడిన జగన్ కేసుల్లో వాయిదాలకు హాజరు కావడం లేదన్నారు. 12సంవత్సరాల కాలంలో 3,500పర్యాయాలు తప్పించుకున్నారని, ఇది దేశంలో చరిత్రగా నిలిచిందని, నేరం చేయకపోతే కోర్టుకు హాజరై తీర్పు పొందేవారన్నారు. చంద్రబాబునాయుడు ఎప్పటికైనా కడిగిన ముత్యం అన్నారు. 2024 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.


మాట్లాడుతున్న బీటీనాయుడు

## డూడూ బసవన్న కనుమరుగవుతోందా?

**– పల్లెల్లో కనిపించని గంగిరెద్దుల ప్రదర్శనలు**

**– ఆదరణ లేక పట్టణాలకు వలస పోతున్న కుటుంబాలు**

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** అయ్యగారికి దండం పెట్టు.. అమ్మగారికి దండం పెట్టు.. అంటూ పల్లెల్లో సందడి చేసే గంగిరెద్దుల విన్యాసాలు కనుమరుగవుతున్నాయి. సంక్రాంతి వచ్చిందంటే పల్లెల్లో కనిపించే గంగిరెద్దుల కుటుంబాలు ఆదరణ లేక వలస పోతున్నారు. నేటి తరం పిల్లలు ఆ విన్యాసాలు చూడాలంటే యూట్యూబ్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి. సంప్రదాయం, సంస్కృతికి అద్దం పట్టే పండుగ సంక్రాంతి. తెలుగువారి లోగిళ్లలో రంగురంగుల ముగ్గులు, వాటిపై కనిపించే గొబ్బిళ్లతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి, ఇదే సమయంలో గంగిరెద్దుల యజమాను లు వివిధ రకాల వస్త్రాలంకరణతో పల్లెలకు వచ్చి పలు విన్యాసాలు చేస్తూ ఆకట్టుకుంటారు.



**ఆ వృత్తినే వదిలేస్తున్నారు:** ఇంటి మేలు జరుగుతాదని చెప్పు.. మంచి జరుగుతాదని చెప్పు అంటూ గంగిరెద్దులతో తలలను ఊపిస్తున్నారు. ఒకనాడు దేదీప్యమానంగా వెలిగిన గంగిరెద్దాటలు యాచక వృత్తిని అవలంభించిన అవి విద్వత్తును ప్రదర్శించే గంగిరెద్దుల మేళంగానూ, ప్రజలను వినోదపరిచే, ఆనందింపజేసే కళారూపంగాను ఖ్యాతి వహించింది. గంగిరెద్దుల మేళాల వారు, రెండు మూడు కుటుంబాలు కలిసి అయిదారు అందమైన బలిసిన గంగి రెద్దులతో దండుగా బయలుదేరి ఆంధ్రప్రదేశ్‌ల ఆ మూల నుంచి ఈ మూల వరకు మకాంలు వేస్తూ జీవ యాత్రలు చేసేవారు. ఒకప్పుడు రాజులు, జమీందారులు వారి వారి ప్రాంగణాలత్లో గంగిరెద్దులాటను ఏర్పాటు చేసుకొని వినోదించేవారు. గంగిరెద్దుల వారు ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా ఉన్నారు. అయితే వారిలో ఎక్కువమంది తెలుగుభాషనే మాట్లాడారు. వీరికి ఒక ఊరనేది లేదు. సంచార జీవులపై వీరు పర్వదినాల్లోనూ, ముఖ్యమంగా రైతులకు పంటలన్నీ చేతికి వచ్చే సమయాల్లో తిరిగేవారు. ఆ రోజుల్లో గంగిరెద్దుల ఆటంటే మహాదానందంతో హాజరయ్యేవారు. వాయిద్యానికి అనుకూలంగా గజ్జెల కాళ్లతో నృత్యం చేసేది, పడుకోమంటే పడుకునేది, లేవమంటే లేచేది. కానీ ఇప్పుడు ఆ నృత్యాలు ఎక్కడా కనిపించడం లేదు.

## శ్రీ వల్లెలాంభదేవిని దర్శించుకున్న ఆదిమూలపు



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ నాయకులు ఆదిమూలపు సతీష్ శనివారం కోడుమూరులో హంద్రీనది ఒడ్డున వెలసిన చదువులతల్లి శ్రీ వల్లెలాంభ దేవాలయంలో ప్రత్యక పూజలు జరిపి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గురువర్యులు శ్రీ పక్కీరప్పతాత దీవెనలు తీసుకున్నారు. జెడ్పిటిసి రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి రమేష్ నాయుడు, గుంతకంటి మల్లారెడ్డి,జీతూరి ప్రసాద్, ప్రవీణ్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన అరోరా నగరవాసులు



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** నగరంలోని అరోరానగర్‌కు చెందిన పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. శనివారం మౌర్య ఇన్‌లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీజీ భరత్ వారికి కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో టీజీ భరత్ గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలిస్తే ప్రజలందరికీ మేలు జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అంది, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో చేరిన వారందరూ క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజల్లో చైతన్యం తీసుకరావాలన్నారు. టీడీపీ నేత బాలు ఆధ్వర్యంలో వీరయ్య, ఓబులేసు, రాము, హరి, ఆంజనేయులు, మల్లి, రక్షిష్, రోషి, పవన్, రాజు, ప్రదీప్‌లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత సూర్యనారాయణ పాల్గొన్నారు.

## 14న గోదాదేవి కల్యాణోత్సవం...

### 15న రథోత్సవం


రథోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీభగవత్ సేవా సమాజ్ సభ్యులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ధనుర్మాసంలో శ్రీవేంకటేశ్వరస్వామికి నిర్వహించే తిరుప్పావై పూజల్లో భాగంగా ఆదివారం గోదాదేవి సమేత రంగనాథస్వామి దివ్య కల్యాణోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సూరయ్య, శ్రీనివాసులు తెలిపారు. శనివారం పట్టణంలోని సంజీవనగర్ కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుప్పావై వ్రత పరిసమాప్తిలో భాగంగా గోదాదేవి కల్యాణోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 15వ తేదీ లోక కల్యాణార్థం శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ వెంకటేశ్వరస్వామి దివ్య రథోత్సవం పట్టణ పురవీధుల్లో శోభాయాత్రగా కొనసాగుతుందని తెలిపారు. ఉదయం 9గంటల ఉంచి రథోత్సవం ప్రారంభమై శ్రీనివాసనగర్ సెంటర్, నాగులకుంట రోడ్డు, వివేకానంద సెంటర్ మీదుగా గాంధీచైక్ సెంటర్ వరకు వెళ్లి అదే దారిలో తిరిగి సంజీవనగర్ రామాలయం చేరుకుంటుంద న్నారు. ఎంతో వ్యయ ప్రయాసాలతో ఈ సంవత్సరం రథోత్సవంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రథోత్సవం ముందు భాగంలో చండీమేళం, ధర్మవరం నుంచి కీలుగుర్రాలు, విజయవాడ నుంచి బుట్టబొమ్మలు, దేవతా మూర్తుల వేషధారణ, కోలాటం, చెక్క భజనలు, డప్పు వాయిద్యాలు తదితర కళాకారుల బృందాలచే పురవీధుల గుండా రథోత్సవం శోభాయామానంగా వెళుతుందన్నారు.

